క్లుప్తంగా

టీచర్‌పై దాడి అమానుషం



ధర్పల్లి : కోటగిరి జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడిపై దాడి చేయడం సమంజసం కాదని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ సెక్రటరీ బాలయ్య అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో శనివారం వారు మాట్లాడారు. బాధ్యులను శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో పీవైఎల్ మండల అధ్యక్షుడు సాయన్న, నాయకులు నిమ్మల భూమేష్, గులాం హుస్సేన్, కృష్ణ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



జక్రాన్‌పల్లి : జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన మంగళి చిన్న గంగాధర్‌కు మంజూరైన రూ.44,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ సర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి పంపిణీ చేశారు. చెక్కు మంజూరుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీలు కవిత, వీజీగౌడ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్, మేకల శేఖర్, చింటు, మహేష్ పాల్గొన్నారు.

విశ్వకర్మ క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ నాగారం : జెడ్పీ కార్యాలయంలో విశ్వకర్మ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం క్యాలెండర్‌ను శనివారం జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గోపాలకృష్ణ చార్య, ప్రధాన కార్యదర్శి రాజారాం ఆచార్య, ట్రెజరర్ శ్రీధరాచార్య, జిల్లా గౌరవ అధ్యక్షులు మనోహర్ ఆచార్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగిన నిరాహార దీక్షలు

బోధన్ : బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 27వ రోజుకు చేరాయి. దీక్షలో విద్యార్థి జేఏసీ ప్రతినిధి శివకుమార్, అన్వర్ అలీ, జమీర్‌లు కూర్చున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి, న్యాయవాదులు అడ్లూరి శ్రీనివాస్, శంకర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్మిక నేతకు ఘన నివాళి

బోధన్ : పట్టణ కేంద్రంలోని రాకాసిపేట్‌కు చెందిన ఎన్డీఎస్ఎల్ విశ్రాంత కార్మికుడు, సీఐటీయూ, కార్మిక సంఘ నాయకుడు ఓటర్‌కార్ సాయిలు గుండెపోటుతో మృతి చెందగా శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో సీపీఎం, సీఐటీయూ వివిధ కార్మిక సంఘాల జిల్లా, డివిజన్ ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో అంత్యక్రియలకు తరలివచ్చారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లకోసం కొనసాగుతున్న సర్వే



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని 36 వార్డులో డబుల్‌బెడ్‌రూం సర్వే కొనసాగుతుంది. ఆర్మూర్ ప్రజలు డబుల్ బెడ్‌రూంల కోసం దరఖాస్తులు చేస్తుకున్నారు. కాగా ఉన్నతాధికారుల అదేశాల మేరకు మున్సిపల్, రెవన్యూ అధికారులు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తుదారుల ఆధార్‌కార్డు, ఇంటి నెంబర్, ఓటర్‌ఐడి, ఇళ్లు ఉన్నాయా లేదా అని విచారిస్తున్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని జంబిహనుమాన్ ఆవరణలోని అయ్యప్ప ఆలయంలో శనివారం అయ్యప్ప సేవా సమితి, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు. వేద పండితులు వెంకన్న, నర్సింగరావు, అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా ప్రధానకార్యదర్శి పెంట జలంధర్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గొర్త దేవేందర్, గురుస్వామి గంగాధర్ గౌడ్, శ్రీహరి ఉన్నారు.

సంక్రాంతి సందడి..

- మార్కెట్లో నోముల అమ్మకాలు
- ఉత్సాహంగా పతంగులు ఎగురవేసిన చిన్నాపెద్దలు
- ఘుమఘుమలాడిన పిండివంటలు



నగరంలోని హెడ్‌పోస్టాఫీస్ ప్రాంతంలో పతంగుల అమ్మకాలు



సారంగపూర్‌లో భోగిమంటలు వేసిన గ్రామస్తులు

మోపాల్(నిజామాబాద్ రూరల్) : మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన చౌరస్తాలో ఉదయాన్నే భోగి మంటలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యువకులు గాలిపటాలను ఎగురవేశారు. డీజేలు పెట్టుకుని నృత్యాలు చేస్తూ రోజంతా ఉల్లాసంగా గడిపారు.

కాశీవిశ్వనాథ ఆలయంలో..

డిచ్‌పల్లి : మండల కేంద్రంలోని కాశీవిశ్వనాథ ఆలయం ప్రాంగణంలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఆలయ నిర్వాహకులు మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పలువురు మహిళలు, యువతులు ఉత్సాహంగా రంగు రంగుల ముగ్గులు వేశారు. సంతూర్ ప్రొడక్ట్స్, గ్రీన్ చెఫ్ కంపెనీ తరపున విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి గంగామణి, రెండవ బహుమతి రేఖ భాగ్యలక్ష్మి అందుకున్నారు. మరో 22 మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజారాం, బండి జ్ఞానేశ్వర్, చెంచురెడ్డి, శ్రీనివాస్, రేఖలక్ష్మణ్, చౌకి రాములు, కట్టా అశోక్, అంతరెడ్డి మోహన్‌రెడ్డి, దాసు, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు శనివారం భోగి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే భోగి మంటలు వేశారు. పిల్లలపై రేగుపండ్లు పోసి ఆశీర్వదించారు. మహిళలు, బాలికలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. యువకులు గాలిపటాలు ఎగురవేశారు. హరిదాసులు, గంగిరెద్దుల వారు సందడి చేశారు. కొత్త బట్టలు ధరించి, కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి పిండివంటలు తయారు చేసి విందు భోజనాలు ఆరగించారు. టీఎస్ఎస్పీ ఏడవ బెటాలియన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో భోగి మంటలు వేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ సత్యశ్రీనివాసరావు దంపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం : లయన్స్‌క్లబ్ ఆఫ్ నిజామాబాద్ డైమండ్ ఆధ్వర్యంలో శనివారం మాడ్రన్ పబ్లిక్ స్కూల్‌లో కాలనీవాసులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు క్లబ్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చిలుముల భూషణ్ చారి, డీసీఎస్ నర్సింహారాజు, ఆర్‌సీ శివాజీ, డీఎస్.నరేంద్ర కుమార్, ద్వారకాదాస్ అగర్వాల్, ఉత్తంకుమార్, యేగేందర్‌రెడ్డి, సంతోష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలోని కాశీవిశ్వనాథ ఆలయంలో ముగ్గులు



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రతినిధులు



డిచ్‌పల్లిలో ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు



బెటాలియన్‌లో భోగి మంటల చుట్టూ తిరుగుతున్న కమాండెంట్ దంపతులు



పవన్‌నగర్‌లో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

కమనీయం గోదారంగనాథుల కల్యాణం

- నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు



ఇందూరు తిరుమలలో గోదాదేవి కల్యాణానికి హాజరైన భక్తులు

నిజామాబాద్ సిటీ: జిల్లాలో శనివారం వైష్ణవాలయాల్లో గోదా రంగనాయకుల కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జెండా బాలాజీ మందిరం, సుభాష్‌నగర్ శ్రీ రామాలయం, బ్రహ్మపురిలోని చక్రంగుడి ఆలయం, దుబ్బా మహాలక్ష్మి ఆలయం, గంగాస్థాన్ గణపతి సచ్చిదానంద ఆశ్రమం ఆలయాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదానాలు నిర్వహించారు. జెండా బాలాజీ మందిరంలో ఈవో వేణు, చైర్మన్ జాలిగం గోపాల్, ధర్మకర్త అలివేలు మంగ, సాయిలు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అర్చకులు సారంగపాని, శ్యాంసుందరాచార్యులు గోదా రంగనాయకుల కళ్యాణాన్ని జరిపించారు. ఆలయ అర్చకులు నాగరాజు చార్యులు, జూనియర్ అసిస్టెంట్ అంజనేయులు ప్రతినిధులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామంలోని వర వెంకట లక్ష్మీ బాలాజీ ఆలయంలో శనివారం భక్తులు గోదాదేవి కల్యాణాన్ని నిర్వహించారు. వేద పండితుడు చక్రవర్తి సుదర్శనాచార్యుల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని జరిపించారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, సర్పంచ్ మాదరి లత దేవరాజ్, ఎంపీటీసీ సభ్యుడు పోతే రాజు, మాజీ సర్పంచ్ గాండ్ల భూమిక శేఖర్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, గ్రామాభివృద్ధి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో..

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి టీఎస్ఎస్పీ ఏడవ బెటాలియన్ లోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో గోదాదేవి, రంగనాథ స్వామి వారి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ ఎన్‌వీసత్యశ్రీనివాసరావు వర్ధని దంపతులు గోధారంగనాథ స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కల్యాణోత్సవంలో ఆర్ఐలు, ఆర్ఎస్సైలు భక్తులు పాల్గొన్నారు.

ఇందూరు తిరుమలలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణమహోత్సవానికి నర్సింగ్‌పల్లితోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా ఆలయ ఆస్థాన గాయకులు నందిని, ప్రేరణి, విజయ్, ప్రణతి, సాత్విక, వరుణ్, నగ్న, మహేష్, తదితరులు ఆలపించిన కీర్తనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి దంపతులు, జిల్లా సహకార అధికారి సింహాచలం ముఖ్య అతిథిగా హాజరై గోదా కళ్యాణంలో పాల్గొన్నారు. సర్పంచి సాయిరెడ్డి, ఎంపీటీసీ రాములు, కమిటీ సభ్యులు రవీందర్ యాదవ్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, రమేష్, భాస్కర్, వేదపండితులు సంపత్ కుమారాచార్యులు, రోహిత్, భక్తులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : ధనుర్మాస ముగింపు వేడుకల్లో భాగంగా శనివారం డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ సముదాయంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవీ రంగనాథ స్వామి వారి కల్యాణ వేడుకలు జరిగాయి. జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రావుల బ్రహ్మానందం, సభ్యులు కొనకంచి సుబ్బారావు, అంజనేయులు తదితరులున్నారు.



నగరంలోని సుభాష్‌నగర్ రామాలయంలో గోదా రంగనాయకుల కల్యాణోత్సవం



బ్రాహ్మణ్‌పల్లిలో..



బెటాలియన్‌లో..



ధర్మారం(బి) గ్రామంలో..



చక్రం గుడిలో..

జాతీయ జాంబోరిలో విద్యార్థుల ప్రతిభ



సిరికొండ : రాజస్థాన్ రాష్ట్రం పాలి జిల్లాలో జరిగిన భారత్ స్కౌట్స్ గైడ్స్ 18వ జాతీయ జాంబోరిలో సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి ఉత్తమ గ్రేడ్ (ఏ) సాధించారని ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య శనివారం తెలిపారు. రాష్ట్రం తరపున పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు సంజన, వైష్ణవి, సింధు, రచన, యశ్వంత్, సలాం, నవీన్ కలర్ పార్టీ, మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యం, స్కిలోరమ, అడ్వెంచర్ ఆక్టివిటీస్‌లో తమ నైపుణ్యంతో ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించారు. రాష్ట్రం తరపున కలర్ పార్టీకి ఎంపికైన పాఠశాల విద్యార్థుల బృందం జాతీయ స్థాయిలో బెస్ట్ ట్రీకి ఎంపిక కావడం జరిగిందన్నారు. జాంబోరిలో పాల్గొన్న విద్యార్థులను స్కౌట్స్ గైడ్స్ రాష్ట్ర కార్యనిర్వాహక, శిక్షణ కమీషనర్ పరమేశ్వర్ అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ సమన్వయ కార్యదర్శి లింగం, రాష్ట్ర ప్రతినిధి సాల్మన్, గైడ్ కెప్టెన్ వనిత పాల్గొన్నారు.

సంస్కృతిని భావితరాలకు అందించాలి



పెద్దరామమందిర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

- ఉత్సాహంగా ముగ్గుల పోటీలు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ



విజేతలకు బహుమతులందిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

సుభాష్‌నగర్ : మన సంస్కృతీసంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త పేర్కొన్నారు. నగరంలోని గాజుల్‌పేట్‌లోగల పెద్ద రాంమందిర్ ఉన్నత పాఠశాలలో నిజామాబాద్ అర్బన్ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ హిందూ పండుగలను మనమందరం కలిసికట్టుగా చేసుకోవాలని సూచించారు. యువతులు, మహిళలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని, పోటీలకు ఇంత పెద్ద ఎత్తున తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. సూర్యనారాయణ లాంటి నాయకుడు జిల్లాలో ఉండటం అదృష్టమని, ఏ సమయంలోనైనా ఎవరికైనా ఆయన అండగా ఉంటారని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పంచరెడ్డి ప్రవళిక పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, పాల్గొన్న మహిళలందరికీ కిసాన్ ఫ్యాషన్ మాల్ ఆధ్వర్యంలో చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మమతా ప్రభాకర్, లక్ష్మీనారాయణ, వీరేందర్, పోలీస్ శ్రీనివాస్, ఎడ్ల బాలు, కిషన్, రమేశ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు



సిరికొండ : మండలంలోని పందిమడుగు గ్రామంలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీలను శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగనర్సయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో అన్నదానం



బోధన్‌టౌన్(బోధన్) : పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో హిందు ధర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీరామమందిరంలో శనివారం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పంత పెద్దమనుషుల ఎన్నిక

నందిపేట్(ఆర్మూర్): నందిపేట మండల కేంద్రంలోని బలుగం పంత పెద్ద మనిషిగా గాండ్ల సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నందిపేట జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంతోష్‌ను, ఉపాధ్యక్షుడు నడుకుడ ప్రశాంత్‌ను తోటి కులస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడుకుడ సంజీవ్, దుబాయి శ్రీను, మంద మహిపాల్, దేవరెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,800	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,995	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)


	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	25	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	25	40	ఆలుగడ్డ	20	35
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1- వారసుడు -10.10,1.20,4.30 7.40,10.50
స్క్రీన్-2-వీరసింహారెడ్డి - 10.20,1.35,4.40 7.50
స్క్రీన్-3-వాల్తేరు వీరయ్య -10.30,1.30 4.30,7.30,10.30
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1-వాల్తేరు వీరయ్య -9.30,12.50,4.10 7.30,10.50
స్క్రీన్-2-వారసుడు-9.30,3.30,7.00,10.30
కళ్యాణం...కమనీయం -1.00
స్క్రీన్-3-వీరసింహారెడ్డి -9.00,4.00, 7.30 11.00 -వారసుడు -12.30
స్క్రీన్-4- వాల్తేరు వీరయ్య -10.20
వీరసింహారెడ్డి -1.40
తెగింపు -5.10 10.50
కళ్యాణం...కమనీయం...-8.20
దేవి వీరసింహారెడి
నటరాజ్ ధమాకా
లలితామహల్ వాల్తేరు వీరయ్య
శ్రీదేవి ధమాకా
విజయ్ వారసుడు

చదువుతోనే బంగారు భవిత



కమ్మర్‌పల్లి : పిల్లల బంగారు భవితకు చదువే ఉత్తమ మార్గమని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్, టీఎస్‌పీఎస్‌సీ సిలబస్ కమిటీ సభ్యులు చింత గణేశ్, విద్యావేత్త, హైదరాబాద్ ఆర్‌సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఫ్యాకల్టీ మెంబర్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ చింత మోహన్ పేర్కొన్నారు. శని వారం కమ్మర్‌పల్లి పద్మశాలీ కల్యాణ మండపంలో మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలీ విద్యార్థుల ప్రతిభ పురస్కారాలు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. టెన్త్, ఇంటర్, ఎంసెట్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన 60 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు చింత తిరుపతి, ఉపాధ్యక్షులు రాజుల కృష్ణమురళి, గురుడు శ్రీకంఠం, ప్రధాన కార్యదర్శి నల్ల భూమేశ్వర్, కోశాధికారి పోతు ధరణికుమార్, కమ్మర్‌పల్లి అధ్యక్షుడు చింత హన్మంతు, ఉపాధ్యక్షుడు చింత ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.